# బిఆర్ఎస్ అభ్యర్థి ప్రవీణ్ కుమార్ అరోపణలు అర్థ రహితం

-మాజీ ఎమ్మెల్యే గువ్వల బాల్ రాజ్ బ్లాక్ దంద వ్యాపారి

- ఎమ్మెల్యే వంశీ కృష్ణ పై అరోపన తగదు

- జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కుంద మల్లికార్జున్



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :- బిఆర్ఎస్ అభ్యర్థి ప్రవీణ్ కుమార్ అరోపణలు అర్థ రహితం మాజీ ఎమ్మెల్యే గువ్వల బాల్ రాజ్ బ్లాక్ దంద వ్యాపారి అని అందుకే ప్రజలు గుణపాఠం చెప్పారని జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కుంద మల్లికార్జున్ అన్నారు.

ఎమ్మెల్యే వంశీ కృష్ణ మచ్చ లెని నాయకుడు ప్రజా వ్యతిరేక విధానాలకు సపోర్ట్ చేయడు. ఉద్దేశ పూర్వకంగానే రాజకీయ

దురుద్దేశంతో ఎమ్మెల్యే డా.వంశీకృష్ణ పై ఆరోపణలు చేస్తే తగదు అని హెచ్చరించారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ప్రజలకూ చేయాల్సిన మంచి పనులు పై ప్రత్యేక ప్రణాళికతో ముందుకు వెళ్తున్న ఎమ్మెల్యే డా.వంశీకృష్ణ పై

మాజీ ఎమ్మెల్యే గువ్వల బాల్ రాజ్,బిఆర్ఎస్ అభ్యర్థి ప్రవీణ్ కుమార్ నిరాదరణ ఆరోపణలు చేయడం సరి కాదని అన్నారు.

గత ప్రభుత్వంలో అచ్చంపేట లో అనేక రకాలుగా దోపిడీ జరిగింది అని మాజీ ఎమ్మెల్యే గువ్వల అవినీతికి అచ్చంపేట ఆ నియోజకవర్గంలోని మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు బాలరాజుకు ప్రజలు తగిన గుణపాఠం చెప్పారు అని గుర్తు చేశారు.రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో లబ్ధి కోసం రాజకీయ దురుద్దేశంతో వంశీకృష్ణ పై అబద్దాలు మాట్లాడితే సహించేది లేదని ఆయన అన్నారు.ఏన్ని జిమ్మిక్కులు వేసిన పార్లమెంట్ ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ మల్లురవి విజయం సాధిస్తుంది అని అన్నారు.

## అన్నప్రాసన వేడుకలలో పాల్గోన్న పువ్వాళ్ళ,రాయల



ప్రజాగొంతుక న్యూస్ /ఖమ్మం

పాలేరు నియోజకవర్గం నేలకొండపల్లి మండలం నాచేపల్లి గ్రామంలో మండల యువజన కాంగ్రెస్ నాయకులు గట్టిగుండ్ల విజయ్-శిరీష ల కుమారుని అన్నప్రాసన వేడుకలలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ మరియు రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్,టీపీసీసీ సభ్యులు రాయల నాగేశ్వరరావు పాల్గొని చిరంజీవి చిన్ను నీ ఆశీర్వదించారు.అనంతరం కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు భూక్య చిన్ననాయక్ తండ్రి ఇటీవల మరణించిన విషయం తెలుసుకోని వారి కుటుంబాన్ని పరామర్శించారు.ఈ కార్యక్రమంలో కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు మొక్క శేఖర్ గౌడ్ పాలేరు సేవాదళ్ కన్వీనర్ బచ్చలకూరి నాగరాజు యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జెర్రిపోతుల అంజని యడవల్లి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## కొప్పోలు కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడిగా కొట్ర రమేష్



ప్రజా గొంతు క న్యూస్ గుర్రంపోడు...

మండలంలోని కొప్పోలు గ్రామ కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షునిగా కొట్ర రమేష్ ముదిరాజును సీనియర్ నాయకులు కాటేపల్లి రాధాకృష్ణ పంతులు గారి ఆద్వర్యంలో కొట్ర రమేష్ ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ ఆవుల వెంకన్న మాజీ సర్పంచ్ జ్యోతి లింగారెడ్డి బొమ్ము శ్రీనివాస్ యాదవ్ మాజీ ఎంపీటీసీ ఐతగోని శంకర్ గౌడ్ బల్గూరి నాగేష్ గౌడ్ బైరవోని నాగేష్ ఐతగోని వెంకటేశం గౌడ్ మామిడి నెహ్రూ పందుల రమేష్ పాలోజు నారాయణ తదితరులు పాల్గొన్నారు

## బచ్చన్నపేటలో బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు



మహనీయుడు బాబు జగ్జీవన్ రామ్

ప్రజా గొంతుక/ బచ్చున్నపేట మండలం

బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా బచ్చున్నపేట మండల కేంద్రంలోని ఆర్.అండ్. బి అధితి గృహ ప్రాంగణంలో బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు.

ఈ కార్యక్రమంలో బచ్చున్నపేట కాంగ్రెస్ పార్టీ టౌన్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శి లు మహాత్మ చారి కర్రే నరేష్ లు మాట్లాడుతూ అత్యంత పేదరికంలో జన్మించి, అకుంఠిత దీక్షతో అత్యున్నత స్థానానికి ఎదిగిన మహా నాయకుడు, సంక్షేమ రాజ్యం కోసం విశేష కృషి చేసిన మాజీ ఉప ప్రధానమంత్రి, కార్మికుల పక్షపాతి డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ గారి జయంతి సందర్భంగా మహానేతకు నమస్సుమాంజలి ఘటించారు.ఈ కార్యక్రమంలో, నల్లగోని పుష్ప బాలకిషన్,మిన్నలాపురం సిద్దులు టౌన్ కోశాధికారి, గోలి బుచ్చిరాజు, దిడ్డిగ రమేష్, గంగరబోయిన మహెందర్, యం.డి యూసుఫ్ మండల మైనారిటీ అధ్యక్షుడు, జంగిడి విద్యానాథ్, వేముల వెంకట్ గౌడ్, అబ్బసాయిలు, నీల క్రిష్టవేణి టౌన్ మహిళా అద్యక్షురాలు, నీల మల్లేష్, బోడపట్ల అయిలయ్య నక్కవానిగూడెం గ్రామశాఖ అధ్యక్షుడు, సందెల రాము, యం.డి యాకుబ్, అఖిల్, బేతి క్రిష్ణమూర్తి, తమ్మడి మహెందర్, ఆరె మోహన్, కోంద్ర జార్జీ, బొమ్మెన రాజయ్య, పొన్నం శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# రత్నం ప్రదీప్ పై పిచ్చిపిచ్చి కూతలు కూస్తే చూస్తూ ఊరుకోం



## త్వరలో మీ బండారం ఆధారంతో బయటపెడతాం కాసిపేట మండల కాంగ్రెస్ పార్టీ నాయకుల

ప్రజా గొంతుక న్యూస్

మంచిర్యాల జిల్లా శుక్రవారం కాసిపేట.మండల కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతు కాసిపేట మండలంలో రోజు రోజు కి రత్నం ప్రదీప్ కి పెరుగుతున్న ఆదరణ.చూసి ఓర్వలేక కొందరు నాయకులు అసత్య ప్రచారాలు చేస్తున్నారు. ఒక దళిత వ్యక్తి మండల అధ్యక్షుడు అది కుడా అతి చిన్న వయస్సు లో కావడం ఓర్వలేక. అవకాశ వాద రాజకీయం చేసే కొంతమంది నాయకులు రత్నం ప్రదీప్ గారిపై బురద చల్లే ప్రయత్నం చేస్తున్నారు. తను అధ్యక్షుడు అయినప్పటి నుండి ప్రత్యక్ష%శీ% ను కానీ, పరోక్షంగా కానీ చాలా ఇబ్బందులకు గురి చేస్తున్నారు పార్టీ ఇమేజ్ కాపాడడానికి మన అధ్యక్షుడు ఇప్పటి వరకు ప్రతి చర్యలకు దిగలేదు చాలా రోజుల నుండి కొంత మంది గ్రూపు వర్గాలుగా ఉన్న నాయకులు ఎకమై ఎమ్మెల్యే.గడ్డం



వినోద్. దగ్గర కూడా అధ్యక్షుడి పై తప్పుడు ఆరోపణలు చేసి దూరం చేసే ప్రయత్నం చేసారు, అయినప్పటికీ అధ్యక్షుడి పై ఉన్న నమ్మకంతో వారిని ప్రోత్సహించ లేదు వారు.ఎంత ప్రయత్నయించినప్పటికీ ఎలాంటి ఫలితం లేకపోయేసరికి వారందరు కలిసి ఒక గ్రూప్ గా ఏర్పడి అధ్యక్షుడి ని ఎలాగైనా ఇబ్బంది పెట్టి ఎమ్మెల్యే ముందు చెడు గా చిత్రికరిస్తూ దూరం చేయాలనీ మీడియా లో తప్పుడు వార్తలు వ్రాయిస్తున్నారు. ఇటువంటి తప్పుడు ఆరోపణలు చేస్తున్న నాయకులకు మేము సవాలు విసురుతున్నాం వారి దగ్గర ఏవైనా ఆధారాలు ఉంటే భాహిరంగ చర్చకు.రావాలి, వాళ్ళు చేస్తున్న భూ కబ్జాలు, దందాలు అన్ని ఆధారాలతో సహా మా దగ్గర ఉన్నాయ్ అవి త్వరలోబయట పెడతాంమా అధ్యక్షుడు రత్నం ప్రదీప్ కి బహిరంగ క్షమాపణలు చెప్పాలని మండల కాంగ్రెస్ పార్టీ నాయకులుగా మేము డిమాండ్ చేస్తున్నాం

ఈ కార్యక్రమం లో మైదాంరమేష్.డాక్టర్.రాజమౌళి గోలేటి స్వామి అప్పని శ్రీనివాస్.దారవేణి రాజయ్య.చిన్నవేణి పవయ్య ఆల్క రాజు సామ రాజిరెడ్డి జక్కుల చంటి ఏనుగు తిరుపతి రెడ్డి సునీల్ రెడ్డి పన్నాల సురేష్.ఈశ్వర్ కటిక వరం ఉడుతల రాజయ్య

కసడి శ్రీనివాస్ చిలకయ్య కటిక శంకర్ జంపయ్య ప్రభాత్రావుదేవుసింగ్రాజకుమార్ మంద.పోలవేణి పోశం రేషవేణి బాపు గుండా రాజకుమార్ పేరం వేణు కోట అరుణ్ సంజయ్

దుంపటి శ్రీనివాస్ భీమ్ నాయక్ సిహెచ్ శ్రవణ్ అన్వేష్ సంజీవ్ ఆకాష్ తదితరులు పాల్గొన్నారు

# బచ్చన్నపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా నూకల బాల్రెడ్డి





ప్రజా గొంతుక /బచ్చున్నపేట మండలం

జనగామ జిల్లా బచ్చున్నపేట మండలం ఇన్చార్జిగా గత నెల రోజుల క్రితం బాధ్యతలు స్వీకరించిన నూకల బాల్రెడ్డి ని మండల అధ్యక్షుడిగా నియమిస్తూ ఎమ్మెల్సీ, వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్ ఆర్డర్ పత్రాన్ని రిలీజ్ చేశారు. ఈ సందర్భంగా నియామక పత్రాన్ని జనగామ డిసిసి అధ్యక్షులు , కొమ్మూరి ప్రతాపరెడ్డి చేతుల మీదుగా అందజేశారు. మండల అధ్యక్షుడు నూకల బాల్రెడ్డి మాట్లాడుతూ తనకు ఈ అవకాశం కల్పించిన జనగామ డిసిసి అధ్యక్షులు కొమ్మూరి ప్రతాపరెడ్డికి ,సీఎం రేవంత్ రెడ్డికి వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్ లకుప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. మండలంలో పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని భువనగిరి పార్లమెంట్ ఎంపీ అభ్యర్థికి భారీ మెజార్టీ గెలుపు లక్ష్యంగా ముందుకు వెళ్తామని తెలియజేశారు.

### జిల్లా మహిళా కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షురాలు గా పిన్నింటి కావ్య శ్రీరెడ్డి

జనగామ జిల్లా మహిళా కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షురాలు గా పిన్నింటి కావ్య శ్రీరెడ్డి నీ నియమిస్తూ నియామక పత్రాన్ని జిల్లా మహిళా అధ్యక్షురాలు బడికే ఇందిరా, డిసిసి అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి అందజేశారు . ఈ సందర్భంగా కావ్య శ్రీ రెడ్డి మాట్లాడుతూ నా యొక్క నియామకానికి కృషిచేసిన జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొమ్మూరు ప్రతాపరెడ్డి కి మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు బడికి ఇందిరా కి ,రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సునీత రావు కి కృతజ్ఞతలు తెలియజేశారు.నాపై ఎంతో నమ్మకంతో ఈ బాధ్యతల అప్పగించినందుకు వారి యొక్క నమ్మకాన్ని మమ్ము చేయకుండా బాధ్యతలను నిర్వహిస్తారని మహిళా కాంగ్రెస్ అభివృద్ధికి క్షేత్రస్థాయి నుండి పార్టీ నిర్మాణానికి పనిచేస్తానని సందర్భంగా తెలిపారు. ఈ నియామకం కార్యక్రమంలో బచ్చున్నపేట మండల పార్టీ అధ్యక్షులు నూకల బాల్ రెడ్డి, పిన్నింటి నారం రెడ్డి ,జంగిటి విద్యనాథ్, వేముల వెంకట్, బందారం క్రాంతి, మైపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# నారాయణ పేటకు మంజూరైన సైనిక స్కూల్ జాడ ఎక్కడ

## పాలమూరు పార్లమెంటు స్వతంత్ర అభ్యర్థి రుద్రసముద్రం రామలింగం

జిల్లా నారాయణపేట ప్రజా గొంతుక ప్రతినిధి:-// మక్తల్ //

నారాయణపేట జిల్లాకు నూతనంగా కేంద్ర ప్రభుత్వం చే గత నాలుగు సంవత్సరాల క్రితం మంజూర అయిందని నానా హంగామా చేసిన బిజెపి ప్రభుత్వం నేటి వరకు ఎందుకు ప్రారంభించలేకపోయిందని వారు ప్రశ్నిస్తా ఉన్నారు విద్యారంగంలో నారాయణపేట జిల్లా పూర్తిగా వెనుకబడి ఉంది రాకరాక కేంద్ర ప్రభుత్వం సైనిక స్కూల్ మంజూరు చేసిందని గొప్పలు చెప్పి ఈనాటి వరకు కూడా ఆ యొక్క సైనిక స్కూల్ కు సంబంధించి సమాచారం ఎలాంటిది రాలేదు ఎందుకు రాలేదని వారు ప్రశ్నించారు నారాయణపేట జిల్లా అభివృద్ధి చెందాలంటే ఉమ్మడి పాలమూరు పార్లమెంటు జిల్లా పూర్తిగా అభివృద్ధి చెందాలంటే కేంద్రంలో బిజెపి ప్రభుత్వం ఉంది కదా అత్యధిక నిధులు ఎందుకు కేటాయించడం లేదని వారు అన్నారు అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర రైతాంగానికి యమ శాపంలా మారి రైతులందరికీ రైతుబంధు చేస్తానని చెప్పి నేటి వరకు రైతుబంధును వెయ్యకుండా కాలయాపన చేయడం రేవంత్ సర్కార్కు తగునా అని వారు అన్నారు పార్లమెంట్ ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థిగా



పోటీ చేస్తున్న నాలాంటి యువతకు పాలమూరు ప్రజలంతా నన్ను అందరూ ఆశీర్వదించి నన్ను గెలిపిస్తారని కోరుతున్నా

పాలమూరు పార్లమెంటు పరిధిలో ఏడు నియోజకవర్గాలు యువత బాగుపడాలంటే కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం ప్రతి నియోజకవర్గ కేంద్రం కు 100 కోట్లు కేటాయించి యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేలా పరిశ్రమలు ఏర్పాటు చేయాలని వారు డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో నారాయణపేట నియోజకవర్గం పరిధి దేవరకద్ర నియోజకవర్గ పరిధి పాలమూరు పార్లమెంటు పరిధిలో ఉన్న యువత ఆంజనేయులు శెట్టి రమేష్ అర్జున్ వెంకటయ్య నర్సింహా రెడ్డి ఉన్నారు.

# కదం తొక్కుదాం.. తడాఖా చూపుదాం

## - బీఆర్ఎస్ నేతలు ప్రతిపక్షంలోనూ పనికిరారని ధ్వజం

## - ఎమ్మెల్యే డా.సి వంశీకృష్ణ

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :-

రాష్ట్రం నలుమూలల నుంచి తుక్కుగూడ జనజాతర సభకు కదం తొక్కుదాం.కాంగ్రెస్ తడాఖాను దేశానికి చాటుదాం" అని ఎమ్మెల్యే డా.సి వంశీకృష్ణ కాంగ్రెస్ శ్రేణులకు పిలుపునిచ్చారు. నేడు తుక్కుగూడలో జరగనున్న తెలంగాణ కాంగ్రెస్ జనజాతర సభకు నాగర్ కర్నూల్ జిల్లా అధిక సంఖ్యలో నాయకులు కార్యకర్తలు అభిమానులు అత్యధిక సంఖ్యలో హాజరు కావాలని అన్నారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నేతలపై మండిపడ్డారు. "బీఆర్ఎస్ నాయకులు ప్రతిపక్షంలో ఉండడానికి కూడా పనికిరారు. రాష్ట్రాన్ని అధోగతిపాలు చేసి.. నిస్సిగ్గుగా అబద్ధాలు చెబుతున్నారు" అని విమర్శించారు. జనజాతర వేదిక నుంచి ఏఐసీసీ నాయకత్వం తెలంగాణ మోడల్‌గా సందేశం ఇవ్వబోతుందని ఎమ్మెల్యే డా.సి వంశీకృష్ణ వివరించారు. అసెంబ్లీ ఎన్నికలకు ముందు ఏఐసీసీ చీఫ్ ఖర్గే, పార్టీ అధినేత్రి సోనియాగాంధీ, అగ్రనాయకులు రాహుల్, ప్రియాంకలు ఇదే వేదిక నుంచి ఆరు గ్యారెంటీలను ప్రకటించిన విషయాన్ని గుర్తుచేశారు. కాంగ్రెస్ అధినాయకత్వం లోక్‌సభ ఎన్నికల మ్యానిఫెస్టోను కూడా ఇక్కడి నుంచే ప్రకటించనున్నట్లు తెలిపారు. పదేళ్ల కాలంలో రాష్ట్రాన్ని అధోగతిపాలు చేసిన బీఆర్ఎస్.. మతం పేరుతో దేశంలో వైషమ్యాలను సృష్టిస్తున్న బీజేపీకి లోక్‌సభ ఎన్నికల్లో తగిన శాస్తి తప్పదని.. ప్రజాస్వామ్య పరిరక్షణ కాంగ్రెస్ తోనే సాధ్యమని న్నారు.



# "చలో తుక్కుగూడ" కదిలి వెళ్దాం

## ఓ బి సి జిల్లా వైస్ చైర్మన్ చెరుకూరి శ్రీనివాస్ యాదవ్

ప్రజా గొంతుక/ బచ్చన్నపేట మండలం



జనగామ జిల్లా బచ్చన్నపేట మండల కేంద్రంలో ఓ బి సి జిల్లా వైస్ చైర్మన్ చెరుకూరి శ్రీనివాస్ యాదవ్ పత్రిక ప్రకటన చేస్తూ ఈ విదంగా మాట్లాడారు. నేడు జరిగే తుక్కుగూడ జన జాతర కు జనగామ డిసిసి అధ్యక్షులు కొమ్మూరి ప్రతాపరెడ్డి ఆదేశాల మేరకు జనగామ నియోజకవర్గం బచ్చన్నపేట మండల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, యువజన కాంగ్రెస్ కార్యకర్తలు, బూతు స్థాయి నుండి కార్యకర్తలు ప్రజలను పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమానికి ఆల్ ఇండియా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లికార్జున కార్గే,సోనియా గాంధీ రాహుల్ గాంధీ,రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ప్రతిష్టాత్మకత కంగా తీసుకున్న కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో విడుదల చేయనున్నారు. తుక్కుగూడలో ఎన్నికల సమయంలో రాష్ట్ర ప్రభుత్వ ఏర్పాటు చేయడానికి 6 గ్యారంటీల మేనిఫెస్టో ఈ ప్రాంగణం నుండి విడుదల చేయడం జరిగిందని గుర్తు చేశారు.అదేవిధంగా నేడు జరగబోయే జన జాతర సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

# దేశ సంస్కరణ కోసం కృషి చేసిన గొప్ప మేధావి డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ ...



తరిగొప్పుల, ప్రజా గొంతుక న్యూస్

డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 117 వ జయంతి సందర్భంగా తరిగొప్పుల మండల కేంద్రంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వగలబోయిన యాదగిరి ఆధ్వర్యంలో జగ్జీవన్ రామ్ 117వ జయంతి ఉత్సవాలు ఘనంగా జరిగాయి.. అనంతరం నాయకులు ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. బి.జె.ఆర్ బ్రిటిష్ ప్రభుత్వ అణచివేతల్ని ఖండిస్తూ అనేక సభలు, సమావేశాలు, ర్యాలీలను నిర్వహించారనీ. కానీ అంబేద్కర్ స్వాతం త్ర్యం సిద్ధించే లోపే తన జాతి బానిస సంకెళ్ళ నుంచి విముక్తి కావాలని కోరుకున్న గొప్ప వ్యక్తి బి జె ఆర్ అని అన్నారు. బాబూ జగ్జీవన్‌రామ్ 1946 మధ్యంతర ప్రభుత్వంలో కార్మిక శాఖమంత్రిగా, కేంద్ర కేబినెట్ మంత్రిగా పనిచేసి దేశ అభివృద్ధి కోసం ఎన్నో సంస్కరణలను తీసుకువచ్చారని ఆయన గొప్పతనాన్ని కొనియాడారు. దళితులు, వెనుకబడిన తరగతులు, అణచివేతకు గురైన వర్గాల ఉన్నతి కోసం, వారి హక్కుల సాధన కోసం నిరంతరం పోరాటాలు, కార్మికోద్యమాలను నడిపారని తెలిపారు. కార్మికశాఖ మంత్రిగా, కార్మిక సంక్షేమ విధానాలకు బాటలు వేసిన బాబూ జగ్జీవన్ రామ్ ... కార్మిక లోక పక్షపాతి అని కీర్తించారు. జీవిత పర్యంతం పేదలు, పీడిత వర్గాల సంక్షేమం, హక్కుల సాధన కోసం పనిచేసిన బాబు జగ్జీవన్ రామ్ ప్రజలు ప్రేమగా పిలుచుకునే 'బాబూజీ' గా ప్రఖ్యాతులయ్యారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండలంలోని అన్ని గ్రామాల అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, సోషల్ మీడియా కోఆర్డినేటర్, యూత్ నాయకులు , సీనియర్ నాయకులు ,కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఓట్ల కోసమే కరువు పర్యటనలు చేస్తూ.. దొంగ డ్రామాలాడుతున్నారు



## - కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రాంప్రసాద్ గౌడ్

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :-

ప్రధాని మోదీ, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ పై కాంగ్రెస్ పార్టీ బల్మూర్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రాంప్రసాద్ గౌడ్ విమర్శలు గుప్పించారు. నరేంద్ర మోదీ, అమిత్ షా జోడి కలిసి దేశాన్ని అధోగతి పాలు చేశారని ఆరోపించారు. వ్యవసాయ రంగాన్ని అభివృద్ధి చేయకుండా వికాస్ భారత్ అంటూ అబద్దాలాడుతూ మరోసారి అధికారంలోకి రావాలని చూస్తున్నారని విమర్శించారు. శుక్రవారం ఆయన ఒక ప్రకటనలో తెలిపారు. కేసీఆర్ ఓట్ల కోసమే కరువు పర్యటనలు చేస్తూ దొంగ డ్రామాలాడుతున్నారని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీతో కరువు రాలేదు రాష్ట్రాన్ని అప్పులపాలు చేసి.. కేసీఆర్ ఖాళీ గల్లా పెట్టెను మిగిల్చారని ఆయన అన్నారు. బిడ్డను ఈడి వెంటాడుతుంది, కొడుకును తండ్రిని ఫోన్ టాపింగ్ వేటాడుతుందని చెప్పారు. ఈ దేశంలో ప్రజాస్వామ్యం పరిరక్షించబడాలంటే కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలని అన్నారు. నాగర్ కర్నూల్ పార్లమెంట్ ఎన్నికల్లో డాక్టర్.మల్లురవిని అధిక మెజార్టీతో ఎంపీగా గెలిపించాలని కాంగ్రెస్ పార్టీ బల్మూర్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రాంప్రసాద్ గౌడ్ కోరారు.